www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 5 అక్టోబర్ 2023



అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ కోర్సులకు దరఖాస్తు తేదీ పొడగింపు

ప్రజాశక్తి - క్యాంపస్: డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, బిఎల్ఐసి ఎమ్మెల్యే వివిధ డిప్లమా కోర్సులకు చేరెందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 20వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు పొందవచ్చుని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల రీజనల్ కోఆర్డినేటర్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.మల్లికార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు, పిజీ ఎమ్ఏ, ఎమ్ కాం, ఎమ్మెస్సీ కోర్సులు, బిఎల్ఐసి, ఎంఎల్ఐసి, ఎస్సిఏ, ఎంబిఏ, డిప్లమా కోర్సులు పిజిడబ్ల్యూ డిడబ్ల్యూఎస్, పిజి డిసిహెచ్టి కోర్సులను ఆఫర్ చేస్తుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్సైట్లో ఈనెల 20 వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను పూర్తిచేసి హార్డ్ కాపీలను ఎస్వీ ఆర్ట్సకళాశాల అధ్యయన కేంద్రంలో అంద జేయాలని సూచించారు. వివరాలకు 73829 29617నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు

రూ.1.36 కోట్లతో త్వరలో మండపం పునర్నిర్మాణం పనులు ప్రారంభం : టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి

అలిపిరి వద్ద ఉన్న మండపాన్ని పరిశీలిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల నడక మార్గంలో అలిపిరి పాదాల మండపం వద్ద భక్తులు విశ్రాంతి తీసుకునే పురాతన రాతి మండపం శిథిలావస్థకు చేరుకున్నదని, దీనిని త్వరలో పునర్నిర్మించనున్నట్లు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి చెప్పారు. బుధవారం ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద ఈవో, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 16వ శతాబ్దంలో అప్పటి రాజులు శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు నడక మార్గానికి ఇరువైపులా రెండు రాతి మండపాలు నిర్మించినట్లు తెలిపారు. ఈ మండపాలలో ఒకటి శిథిలావస్థకు చేరుకున్నదని, ఈ మండపాన్ని గతంలో ఇదివరకే ఒకసారి మరమ్మతులు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఈ మండపానికి మరమ్మతులు చేసేందుకు కూడా వీలుకాదని టీటీడీ ఇంజనీరింగ్ విభాగం వారు ఇచ్చిన నివేదిక అనుసరించి దీనిని పునర్నిర్మించాలని టీటీడీ నిర్ణయించిందన్నారు. ఇందులోని రాతి స్తంభాలు, పైకప్పును పునర్నిర్మాణంలో వినియోగిస్తామన్నారు. ఈ మండపం వెనుక వైపున గోడ పూర్తిగా కూలిపోయిందని మండపంలోనికి భక్తులు వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూ.1.36 కోట్లతో త్వరలో ఈ రాతి మండపం పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. గతంలో తిరుమలలోని పార్వేటి మండపం శిథిలావస్థకు చేరుకున్నందున పునర్నిర్మించినప్పుడు కూడా కొన్ని సామాజిక మధ్యమాలలో, కొందరు వ్యక్తులు టీటీడీపై దుష్ప్రచారం చేశారన్నారు. దీనివలన భక్తుల మనోభావాలు దెబ్బతింటుందని ఇకపై ఇలాంటి దుష్ప్రచారం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఈవో మండపం వెనుకవైపు దెబ్బతిన్న గోడను, మండపంలోని రాత్రి స్తంభాల గురించి మీడియాకు వివరించారు. సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, ఇఇ ప్రసాద్, డిప్యూటీ ఇఇ ప్రకాష్‌బాబు, ఏఈ బాలకృష్ణ పాల్గొన్నారు.

థ్రిల్లర్ యాక్షన్, ప్రేమకథా చిత్రం 'స్పార్క్'

తిరుపతిలో సందడి చేసిన ఆ చిత్రం యూనిట్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: పాన్ ఇండియా స్థాయిలో మంచి థ్రిల్లర్, యాక్షన్, ప్రేమ సమ్మేళనంతో రూపొందించిన స్పార్క్ చిత్రం ఒక కొత్త బెంచ్ మార్క్ నిలిచి ప్రేక్షకులను ఆకట్టుందని స్పార్క్ హీరో విక్రాంత్ తెలిపారు. నవంబర్ 17వ తేదీన స్పార్క్ చిత్రం విడుదల నేపథ్యంలో చిత్రం యూనిట్ తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన సందర్భంగా బుధవారం ఓ. ప్రైవేటు హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పార్క్ చిత్రంలోని రెండవ పాటను,ట్రైలర్ ను విడుదల చేశారు. అనంతరం ఆ చిత్రం కథ, స్క్రీన్ప్లే దర్శకుడు,హీరో విక్రాంత్ మాట్లాడుతూ సినిమా అంటే తనకెంతో ఇష్టం కావడంతో ప్రత్యేకశిక్షణ పొందానన్నారు. తెలుగులో రాజమౌళి, సుకుమార్, తమిళ దర్శకుడు శంకర్ అంటే తనకెంతో ఇష్టమని, ఈ నేపథ్యంలో యూఎస్‌లో జరిగిన కొన్ని యధార్థం సంఘటనలను బేస్ చేసుకొని కొంత కల్పితతో ఈచిత్రాన్ని రూపొందించడం జరిగిందన్నారు. చక్కటి లోకేషన్స్, అద్భుత స్క్రీన్‌ప్లేతో రూపొందించిన ఈచిత్రం దర్శకులు రాజమౌళి, సుకుమార్, శంకర్ షేడ్స్ ఉంటాయని తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూ చూసి ఆనందించేలా థ్రిల్లింగ్, ప్రేమ,యాక్షన్తో పాటు హాస్యంతో ఉంటుందన్నారు. నవంబర్ 17న తెలుగు, తమిళం, మలయాళం కన్నడ వంటి హాజల్లో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఈ చిత్రం హీరోయిన్ మెహరిన్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఒక అద్భుతమైన రీతిలో రూపొందించిన చిత్రం స్పార్క్ అని, ఈ చిత్రం అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. స్పార్క్ చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా పలువురు అభిమానులు వారితో సెల్ఫీలు తీసుకున్నారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

బిజెపి దేశంలో అధికారం చేపట్టిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు విమర్శించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి సమావేశం జరిగింది. దేశంలో ముస్లిం, క్రిస్టియన్స్, దళితులపై జరుగుతున్న దాడులకు బిజెపి మతోన్మాద విధానాలే కారణమని తెలిపారు. అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు ఉండేలా రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజాస్వామ్యంపై, మానవ హక్కుల మీద దాడి చేస్తున్నారని తెలిపారు. దళితుల హక్కుల రక్షణ కోసం డిసెంబరు 4వ తేదీన దేశంలోని అన్ని దళిత సంఘాలను కలుపుకొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని బిజెపి మతవన్మాదనికి వ్యతిరేకంగా చేపడుతున్నామనీ, దీన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ కూడా బిజెపి విధానాలకి అంటకాగడం శోచనీయమనీ, ప్రతిపక్ష టీడీపీ కూడా అదే బాటలో నడవడం పేదలకు మరింత నష్టాలు చేకూరుస్తాయని తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, రమణయ్య, బాలకష్ణ, గురవమ్మ రాజగోపాల్, ముత్యాలయ్య, నారాయణ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వర స్వామివారికి వెండి ఆభరణాల బహూకరణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: స్థానిక కపిలేశ్వర స్వామివారికి బుధవారం వెండి నాగపడగ, వెండి కిరీటం తిరుపతికి చెందిన సూర నరహరి, కుసుమ దంపతులు బహూకరించారు. వీటిని దాతలు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. దాదాపు రూ.14 లక్షలు విలువ గల 16 కేజీల వెండితో తయారు చేసిన ఆభరణాలను స్వామివారికి బహూకరించారు. డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

141 మంది హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నాడు– నేడులో భాగంగా పాఠశాలలలో నిధులు ఉండి గత 15 రోజులు ఖర్చు చేయని 141 మంది పాఠశాలల హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సమగ్రశిక్ష ఏపిసి ని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాడు– నేడు పురోగతిపై జిల్లా కలెక్టర్ సమగ్ర శిక్ష ఏపిసి వెంకట్రమణా రెడ్డితో కలసి అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఈఓలు, సంబంధింత ఇంజనీరింగ్ శాఖల ఈఈ లు, డీఈలు, ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు– నేడు కార్యక్రమంనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని, ఇంతటి ముఖ్యమైన కార్యక్రమానికి ఎంపిడిఓలు, ఎంఈఓలు సంబంధింత ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. నాడు– నేడులో భాగంగా పాఠశాలలలో నిధులు ఉండి ఖర్చు చేయని పాఠశాలల హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, విధులలో అలసత్వంను సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పనులు చేస్తున్నప్పటికీ కొన్ని పాఠశాలలు బిల్లులు అప్ లోడ్ చేయడంలో జాప్యం జరగడం పై ఎంఈఓలను ప్రశ్నిస్తూ వారి సమాధానాలకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయాలని, బిల్లుల అప్ లోడింగ్‌లో ఎక్కువ పెండెన్సీ ఉన్న పాఠశాలల హెచ్ఎంలు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో అప్ లోడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నాడు నేడు కింద పనులు జరుగుతున్న పాఠశాలల్లో నిధుల కొరత ఉన్న పాఠశాలలకు మిగులు నిధులు ఉన్న పాఠశాలల నుండి సర్దుబాటు చేసి పనులను వేగవంతంగా చేసేందుకు ఎంఈఓలు ప్రత్యేకశ్రద్ధ పెట్టి పనిచేయాలని తెలిపారు. దీనితో పాటు సిమెంట్ కూడా మిగులు ఉన్న పాఠశాలల నుండి అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు చేయడం జరుగుతుందని, ఈ విషయంలో పనులు జరుగుతున్న అన్ని పాఠశాలల హెచ్ఎంలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా పాఠశాలలను తనిఖీచేసి సంబంధిత యాప్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. వాలంటీర్ల సర్వే అయిన తరువాత జిల్లాకు అందిన వివరాల మేరకు బడి ఈడు పిల్లలందరి వివరాలను పక్కాగా నమోదు చేయాలని, తప్పొప్పులకు తావివ్వరాదన్నారు. ఈ ప్రక్రియను ఈనెల 11 లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిఈఆర్ (గ్రాస్‌ఎంరోల్మెంట్ రేషియా) లక్ష్యంను పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఇరిగేషన్ ఎస్ఈ విజయ్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్‌డిఈ శ్రీనివాసులు, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, జిఈఆర్ కొ–ఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'అధ్యాపక నియామకాల్లో రోస్టర్ పాటించండి'

ప్రజాశక్తి - క్యాంపస్ : అధ్యాపక నియామకాల్లో విశ్వవిద్యాలయాలలో రోస్టర్ పాటించండి అని నారాయణ గౌడ్ కోరారు. ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ బీసీ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్‌ను పద్మావతి అతిథి గహంలో కలిసి త్వరలో చేపట్టబోయే శాశ్వత అధ్యాపక నియామకాలలో రిజర్వేషన్, రోస్టర్ విధానం సక్రమంగా పాటించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో నామినేటెడ్ పదవులైన ఉపకులపతి, రెక్టార్, రిజిస్ట్రార్, పాలక మండలి సభ్యులు నియామకాలలో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలోని అన్ని విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడం వలన ఉన్నత విద్యను అభ్యసించిన బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. దయవుంచి ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయవలసినదిగా కోరారు.

'బండారు' అరెస్ట్ కరెక్టే : సిపిఐ నారాయణ

ప్రజాశక్తి- నగరి: మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండారు సత్యనారాయణను అరెస్టు చేయడం తప్పేమీకాదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. విమర్శలు, ప్రతి విమర్శలు చేసేటప్పుడు విమర్శ చేసేవారిని రాజకీయ ప్రత్యర్థులు గానే చూడాలి తప్ప వ్యక్తిగత ప్రత్యర్థులుగా చూడకూడదని సూచించారు. రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప క్యారెక్టర్ అసానియేషన్ చేయడం తగదన్నారు. మహిళా నాయకురాలి మీద అసభ్యకరంగా మాట్లాడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకులు బండారు సత్యనారాయణను అరెస్ట్ చేయడాన్ని అందుకే తాను ఖండించలేదన్నారు. రాజకీయాల్లో ఉన్న మహిళల మీద, వారి వ్యక్తిగత జీవితాల మీద మాట్లాడే వారు ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని, వాళ్ళకి శిక్ష పడాల్సిందే అన్నారు. ఈ విషయంలో చట్టరీత్య ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామన్నారు.

వర్చువల్ విధానంలో చాక్లెట్ పరిశ్రమను ప్రారంభించిన సిఎం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: తిరుపతి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూల వాతావరణం, రవాణా ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కే.వెంకట రమణ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వరదయ్యపాలెం మండలం రెండవ యూనిట్‌ను వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. డిపి చాక్లెట్ (కోకోవా) యూనిట్ ద్వారా రూ. 325 కోట్ల పెట్టుబడితో 250 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పనతోపాటు 18000 మంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈసందర్భంగా వర్చువల్‌గా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈకార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని, కంపెనీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ లామ్ ప్రెసిడెంట్ యుఎన్ శర్మ, డిపి కోకోవా ఎండీ దుర్గా ప్రసాద్, జీఎం ఫైనాన్స్ రమణలు సిఎం క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్లాంట్ నుండి ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, ప్లాంట్ హెచ్ఆర్ శంకర్ రెడ్డి, గ్రీన్ లామ్ ప్రతినిధులు కష్ణమోహన్, రాధాకష్ణ, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ జేడి ప్రసాద రావు, ఏపీఐఐసీ నాయుడుపేట స్పెషల్ జోన్ జడ్ఎం చంద్రశేఖరయ్య, నాయుడుపేట స్పెషల్ జోన్ కన్నాలి తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవ తప్పిదాల వల్లనే పర్యావరణానికి ముప్పు : విసి

ప్రజాశక్తి- క్యాంపస్: సహజంగా మానవులు చేసే తప్పిదాల వలనే పర్యావరణానికి ముప్పు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయని ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మహిళ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ఎస్వీయూ సెనెట్ హాల్లో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు ప్రపంచీకరణ పేరుతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విచ్చలవిడిగా వినియోగం చేస్తూ అనవసరమైన చెత్త, చెదారం, వ్యర్థ పదార్థాలను, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పెంచుతూ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారు. పరిశ్రమల వ్యర్థాలు, వాహనాల కాలుష్యం వలన ఆఫ్రికా నుండి అంటార్కిటిక వరకు కార్చిచ్చులు వలన అడవులు అంతరించిపోవడం, మీడతల గుంపుల వలన వ్యవసాయ ఉత్పత్తులకు నష్టం జరుగుతుందన్నారు. పర్యావరణ సురక్షితంపై ఇండియాలో జరిగిన జి 20 సదస్సులో చర్చించడం జరిగిందన్నారు. రిజిస్ట్రార్ ఓఎండి హుస్సేన్ మాట్లాడుతూ వాహనాలు, ఇంధనం వాడకం విపరీతంగా పెరిగినందున వాయు కాలుష్యం పెరిగి పర్యావరణ మార్పులు జరుగుతాయన్నారు. దీనిని తగ్గించడానికి సౌరశక్తిని ఎక్కువగా ఉపయోగించాలి అన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ డైరెక్టర్ మహిళా అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డి.ఉషారాణి, ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.పద్మనాభం, జాతీయ సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ సుధారాణి, ప్రొఫెసర్ ఆర్.బి సత్యవతి, మహిళ అధ్యయన కేంద్రం అధ్యాపకులు రమణ, రాజేశ్వరి, శ్రీలత, జగదీశ్వరి, సునీత, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో హరిత పద్ధతులపై సదస్సు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : ది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'కాలుష్య రహిత స్థిరమైన హరితహిత పద్ధతులు' అనే అంశంపై బుధవారం శ్రీసిటీలో సదస్సు జరిగింది. స్థిరత్వ విధానాలు, జీరో పొల్యూషన్ సాధన రోడ్‌మ్యాప్, గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్–2023 తదితర అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్, సదస్సు ప్రారంభ ఉపన్యాసంలో పర్యావరణ పరిరక్షణ, కార్పొరేట్ బాధ్యతను దష్టిలో పెట్టుకొని పరిశ్రమల స్థాపన, ఇతర సామాజిక మౌళిక సదుపాయాల కోసం నిబద్ధతతో సమగ్ర వద్ధిని సాధించే లక్ష్యంతో శ్రీసిటీ ఎలా ముందుకు సాగుతోందన్నది వివరించారు. ఐజిబిసి –చెన్నై చాప్టర్ ఛైర్మన్, ఒలింపియా గ్రూప్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ చోర్డియా మాట్లాడుతూ, శ్రీసిటీ , వివిధ పరిశ్రమలు అమలు చేస్తున్న సుస్థిరత కార్యక్రమాలను ప్రశంసించారు. కార్బన్ ఉద్గారాలను పెంచకుండా, పర్యావరణ అనుకూల వ్యూహాలతో ముందుకు సాగే కంపెనీలు, సంస్థలను నెట్–జీరో (పూర్తి కాలుష్యరహితం) కంపెనీలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఎలా ప్రతి సంస్థ కూడా 'నెట్ జీరో' కంపెనీగా పిలువబడాలని కోరారు. పచ్చదనం, స్థిరత్వ విధానాలు, నెట్– జీరోకు మార్గదర్శకాలపై సిఐఐ– ఐజిబిసి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఆనంద్ వర్చువల్ ప్రసంగాన్ని అందించారు. నెట్– జీరో ఆలోచన స్వీకరణను వేగవంతం చేయడానికి, నెట్–జీరోలో భాగంగా విద్యుత్ శక్తి, నీరు, వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఐజిబిసి గ్రేడింగ్ విధానాలను ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధన విస్తరణను వేగవంతం చేయడం, ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం, కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీలను అభివద్ధి చేయడం, పారిశ్రామిక ప్రక్రియలను మార్చడం తదితర అంశాలు నెట్–జీరో సాధనలో కీలకాంశాలుగా ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సదస్సు నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించడం లక్ష్యంగా జీవన నాణ్యతను మెరుగుపరచడం, సామాజిక ఆర్థిక వద్ధిని పెంపొందించడం తదితర శ్రీసిటీ పర్యావరణ అనుకూల విధానాలను వివరించారు. కార్బన్–న్యూట్రల్ సిటీగా మారడానికి శ్రీసిటీ నిబద్ధత, దేశంలోని ప్రముఖ గమ్యస్థానంగా ఎలా ఎదిగిందో ఆయన చెప్పారు. శ్రీసిటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ ఎంతో ప్రయోజనకరమైన సదస్సు నిర్వహించినందుకు ఐజిబిసి, సిఐఐ వక్తలకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రతినిదులు చురుగ్గా పరస్పర చర్చల్లో పాల్గొని, వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సుమారు 60 మంది కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు ఇందులో పాల్గొన్నారు.

బడ్జెట్లో 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలి

ప్రజాశక్తి - క్యాంపస్: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో కనీసం 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలని ఏబిఆర్ఎస్ఎం నేతలు పేర్కొన్నారు. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1, 2 తేదీల్లో నాగపూర్‌లో జరిగిన ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యవర్గ సమావేశాలలో దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలపై చర్చించి తీర్మానాలను ఆమోదించడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచార్య వైవి రామిరెడ్డి వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులందరికీ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధించాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని పటిష్టంగా అమలు చేసే ప్రక్రియలో అవసరమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, మరుగుదొడ్లు, అధ్యాపకుల నియామకాలు చేపట్టే దానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో కనీసం 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలని తీర్మానించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులందరికీ ఆరోగ్య భద్రత కల్పించడానికి ఆయుష్మాన్ భవ పథకం కిందకి అధ్యాపకులను తీసుకురావాలని కోరడమైనదన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాలలో దేశవ్యాప్తంగా విద్యారంగానికి విశేష సేవలు అందించిన ప్రొఫెసర్ సంజీవని కేల్కర్, ప్రొఫెసర్ మీనాక్షి జైన్, డాక్టర్ కులదీప్ అగ్నిహోత్రాలను శిక్షణ భూషణ్ అవార్డులతో సత్కరించటం జరిగిందన్నారు. ఈ అవార్డుల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు మరియు ప్రశంసాపత్రాన్ని సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హసబలి చేత సన్మానించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

డిఎఫ్ఓను సన్మానించిన షికారీలు

జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ రెడ్డిని సన్మానిస్తున్న షికారీలు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): తిరుమల పాపవినాశనంలో కొత్త దుకాణాలు ఏర్పాటు అనే అంశంతో ఆందోళనకు గురైన షికారులు, స్థానిక దుకాణదారులు జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ రెడ్డికి తమ ఆవేదనను వ్యక్తపరిచారు. షికారిల ఆవేదనను అర్థం చేసుకున్న సతీష్‌రెడ్డి పాపవినాశనంలో కొత్త దుకాణాలను ఎటువంటి పరిస్థితుల్లో ఏర్పాటు చేయబోమని, ప్రస్తుతం ఉన్న దుకాణాలు యధావిధిగా నియమ నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని షికారీలకు సూచించారు. తమ సమస్యను పరిష్కరించిన సతీష్ రెడ్డిని బుధవారం తిరుపతి కపిలతీర్థం వద్దనున్న జిల్లా అటవీశాఖ కార్యాలయంలో షికారిల నాయకుడు వెల్ మురగన్, కందన్, దుకాణదారులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్ అసోసియేషన్ సభ్యులుగా నంద

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా శ్రీకాళహస్తి చెందిన నందా మెడికల్స్ అధినేత నరసింహులు (నంద) నియమితులయ్యారు. తిరుపతిలో సీమాంధ్ర డ్రగ్ డీలర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా గెలాక్సీ మెడికల్స్ అధినేత పివి రత్నం ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నందా మెడికల్స్ అధినేత నరసింహులు ఎన్నుకున్నారు. సీమాంధ్రలోని అన్ని మెడికల్స్ దుకాణాలు ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. మెడికల్స్ అధినేతలకు ఏ కష్టం వచ్చినా అసోసియేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అధ్యక్షుడు పీవీ రెడ్డిని ఘనంగా సత్కరించారు. మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ సర్వే ఫలితం వెల్లడి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

దేశంలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, భారతీయ పెట్టుబడిదారులలో 'రిస్క్ కాంప్రహెన్షన్'ని నిర్ధారించడానికి పెట్టుబడిదారుల సర్వేను నిర్వహించిందని, దేశవ్యాప్తంగా 1700 మంది యాక్సిస్ ఎంఫ్ పెట్టుబడిదారుల నుండి ఈ సర్వేకు స్పందనలు అందాయి. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్‌లో ఇన్వెస్టర్ల వైఖరి రిస్క్‌ల అవగాహనపై పరిజ్ఞానంను పొందడం ఈ అధ్యయనం లక్ష్యమని యాక్సిస్ ఏఎంసి, ఎండి అండ్ సీఈఓ, గోప్‌కుమార్ వ్యాఖ్ మాట్లాడుతూ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నేడు ఆసక్తికరమైన ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్‌లో ఉంది, ఈ కేటగిరీలో పెరుగుతున్న పెట్టుబడిదారులతో ఒక పరిశ్రమగా ఎదుగుతూనే, ఇన్వెస్టర్లు తగిన సమాచారంతో తమ పెట్టుబడి నిర్ణయాలు తీసుకునేలా చేయడం కూడా తమ బాధ్యత అని అన్నారు. ఆ క్రమంలో, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులతో సంబంధం ఉన్న నష్టాలను అంచనా వేయడానికి పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న సాధనాల గురించి, రిస్క్ గురించి పెట్టుబడిదారుల అవగాహనపై సమాచారం పొందడానికి ఈ సర్వే నిర్వహించబడిందని తెలిపారు. యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ వద్ద, పెట్టుబడిదారులకు తమ పెట్టుబడి ప్రయాణంలో నావిగేట్ చేయడంలో సహాయపడటమే కాకుండా వారి ఆర్థిక లక్ష్యాలు, మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌ల వివిధ అంశాలను అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి బాధ్యతాయుతమైన పెట్టుబడి భాగస్వాములుగా మా పాత్రకు మేము విలువిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తమ సహకరించని వినియోగదారులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యాక్సిస్ ఏఎంసీ సీఐఓ, ఆశిష్ గుప్తా పాల్గొన్నారు.

డిఎఫ్ఓకు షికారీలు సన్మానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల పాపవినాశనం లో కొత్త దుకాణాలు ఏర్పాటు అనే అంశంతో ఆందోళనకు గురైన షికారులు, స్థానిక దుకాణదారులు జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ రెడ్డికి తమ ఆవేదనను వ్యక్తపరిచారు. షికారిల ఆవేదనను సమయస్ఫూర్తితో అర్థం చేసుకున్న జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డి కొత్త దుకాణాలను పాప వినాశనంలో ఇటువంటి పరిస్థితుల్లో ఏర్పాటు చేయబోమని, ప్రస్తుతం ఉన్న దుకాణాలు యధావిధిగా నియమ నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని షికారీలకు సూచించారు. తమ సమస్యను పరిష్కరించిన సతీష్ రెడ్డిని బుధవారం తిరుపతి కపిలతీర్థం వద్దనున్న జిల్లా అటవీశాఖ కార్యాలయంలో షికారిల నాయకుడు వెల్ మురగన్, కందన్, దుకాణదారులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

యథేచ్ఛగా చెట్లు నరికివేత

స్పందించని అధికారులు

ప్రజాశక్తి - కోట : వాతావరణం సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగనన్న పచ్చతోరణం వన మహోత్సవం పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తే జాతీయ అటవీ విధానానికి అనుగుణంగా 33 శాతం పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఆకు పచ్చని ఆంధ్రావని సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమం ఓ యజ్ఞంలా చేపట్టాలని కూడా తెలిపారు. ఇంతగా చెట్ల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆరాట పడుతుంటే కొందరు ఆ చెట్లను నరికివేసి సొమ్ము చేసు కుంటు న్నారు. కోట మండల పరిధిలో ఎక్కడపడితే అక్కడ ఎలాంటి అనుమతులు పొందకుండా నరికివేస్తూ అక్రమంగా అమ్మేస్తుండడంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు కోట మండలంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు పక్కన, కోట దళితవాడ లో ఓ వ్యాపారస్తుడు పలు చోట్ల చెట్లను నరికివేసి అక్కడ దాస్తున్నారు. మొత్తానికి అన్నీ రకాల చెట్లు నరికి వివిధమైన రకాలుగా వ్యాపారం కోసం వినియోగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధింత అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమంగా చెట్లు నరికివేసి విక్రయాలను అడ్డుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ నిధులు విడుదల చేయాలి: సిఐటియు

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ బోర్డు నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు బాలసుబ్రమణ్యం, ఆర్ వెంకటేష్ పేర్కొన్నారు. పుత్తూరు పట్టణంలోని బిల్డింగ్ వర్కర్ల జనరల్ బాడీ సమావేశం ఆర్ వెంకటేష్ అధ్యక్షత బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్ల వేలాది మంది ఉన్నారని వారికి సంక్షేమ బోర్డు నుండి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్లకు క్షేమలు సంక్షేమ బోర్డు నుంచి విడుదల చేయాలని, ఉన్న నిధులను పక్కదారి పట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పుత్తూరులోని తహశీల్దారు కార్యాలయం వద్ద నిల్చుంటున్న బిల్డింగ్ కార్మికులు 40 సంవత్సరాలుగా పనికి వచ్చి వెళ్లేవారు ఆ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బిల్డింగ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, శివకుమార్, మునిశంకర్, గోవింద్ రెడ్డి, మోసెస్, నర్సింహులు, శరవణ, ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి పురుషోత్తం పాల్గొన్నారు.

ప్రైవేట్ బ్యాంకులకు ధీటుగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రైవేట్ బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వ ని చే స్తోం ద ని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ సూచిం చారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్

గూడూరు పట్టణంలోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన రుణ విస్తరణకి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్, తదితరుల చేతులమీదుగా లబ్ధిదారులకు 7కోట్లా 23లక్షల రూపాయలకు సంబంధించిన నగదు చెక్కును అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ మాట్లాడుతై ప్రయివేటు బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలు అందిస్తోందన్నారు. అనేక రకాల రుణ సదుపాయాలున్నాయని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆర్ఎం మోహన్ రెడ్డి, లీడ్ మేనేజరు సుభాష్, చీఫ్ మేనేజరు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలి

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయశాఖాధికారి

ప్ర జా శ క్తి - య ర్రా వా రి పా లె ం: మండలంలో రసాయనిక ఎరువులు విక్రయిస్తున్న ప్రైవేటు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఖాదర్ భాషా బుధవారం తనిఖీ చేశారు. మండలంలో కొన్ని ప్రైవేట్ ఎరువుల దుకాణ యజమానులు ఎంఆర్‌ఫి ధరల కంటే అధికంగా అమ్ముతు న్నారని సమాచారం అందడంతో ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనేటప్పుడు ఎంఆర్‌పి రేట్లు మాత్రమే చెల్లించి ఎరువులు కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రతి పంచాయతీలో రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని ఏవో తెలిపారు.

సెల్ టవర్ ఎక్కి నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నగరి నియోజవర్గం వడమాలపేట మండలంలో టోల్గేట్ సమీపం వద్ద ఉన్న సెల్ టవర్ పైకి కలకడ కు చెందిన మాధవ నాయుడు ఎక్కి నిరసన తెలిపాడు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఆవేదనను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గాలి భాను ప్రకాష్ సంఘటనా స్థలానికి చేరుకొని మాధవ నాయుడుతో మాట్లాడడంతో ఆయన టవర్ దిగి కిందికి వచ్చాడు. మాధవ నాయుడు సెల్ టవర్ దిగడం తో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

క్యాంపస్ : టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు తో మేము సైతం సంఘీభావ ర్యాలీ కి టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెం ట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి..' అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్కే నాయుడు, సాయికుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, బిసన్న పాల్గొన్నారు.

నిరాహార దీక్ష విరమణ

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి -పెళ్ళకూరు: పెళ్లకూరు మండలంలోని అక్కగారి పేట రైతులు ఎన్‌హెచ్ 71 జాతీయ రహదారిలో భూములు కోల్పోయి , నష్టపరిహారం కోసం సిఐటియు ముకుంద ఆధ్వర్యంలో మంగళ వారం నుండి చేస్తున్న రిలే నిరాహార దీక్ష మండల రెవెన్యూ అధికారి ఎస్ రామయ్య హామీతో విరమించారు. తహశీల్దారు రైతులతో మాట్లాడి నష్ట పరిహార విషయమై సమగ్ర సర్వే నిర్వహించి, మీకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్ జేసికి అందించామని పరిహారం రావలసిన రైతులు జెసిని కలిసిన వెంటనే పరిహారం అందుతుందని తెలపడంతో దీక్షను విరమించారు.

రఘువీరారెడ్డిని కలిసిన చిట్టిబాబు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమితులై తొలిసారిగా చిత్తూరుకి వచ్చిన పీసీసీ మాజీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డిని, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుని పిసిసి ఎస్సి విభాగం చైర్మన్ గౌడపేర చిట్టిబాబు బుధవారం కలిసి శ్రీవారి ప్రసాదాలను అందజేసి శాలువా కప్పి సన్మానించారు. చిత్తూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సేవ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి రఘువీరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

శ్రీరామలో ఎన్ఎస్ఎస్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)పై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి తిరుపతి జాతీయ సేవ విభాగం ఆఫీసర్ ఎం.మహేష్ హాజరై విద్యార్థులకు జాతీయ సేవ విభాగం మీద విద్యార్థులకు అవగాహన కలిగించారు. గాంధీజీ ఆశయాలతో జాతీయ సేవ విభాగం ప్రారంభమైందని దాని ముఖ్య ఉద్దేశం సమాజానికి మనకు వీలైనంత వరకు సేవ చెయ్యాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అందరూ సేవ భావం అలవరచు కోవాలన్నారు. శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ జాతీయ సేవ విభాగం కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి, జాతీయ సేవ విభాగం ఆఫీసర్ ఎస్.చక్రి శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష: మంత్రి

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. పుత్తూరు రూరల్ మండలం తిరుమలకుప్పం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికిఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలోఇచ్చిన వాగ్దానాలు అన్ని నెరవేరుస్తూ పేద ప్రజలకు అభివృద్ధిని ఒకవైపు, సంక్షేమాన్ని ఒక వైపు అందించడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజల్లోకి తీసుకొచ్చి ప్రతి పేద ప్రజల ఇంటికీ మంచి వైద్యాన్ని అందించాలని ఆలోచనతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైసిపి కన్వీనర్, మండల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అండ: జడ్‌పిటిసి

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : వైసిపి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని గూడూరు జడ్పిటిసి ఊటుకూరు యామిని పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలోని యామిని స్వగృహంలో మంగళపూరు గ్రామానికి చెందిన పలు వైసిపి కుటుంబాలు మర్యాద పూర్వకంగా జడ్పిటిసి యామిని వైసిపి సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి లను కలిసి పూలమాలలు వేసి శాలవాళ్ళతో సన్మానించారు. వైసిపి కార్యకర్తలు నుండి యామిని దంపతులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యామిని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకున్న పదవీ

బాధ్యత కేవలం ప్ర జా సేవకేనని కా ర్య క ర్త ల కు ఎటువంటి కష్టం వచ్చినా ముం దుం డి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. త్వరలో మరికొన్ని కుటుంబాలు తమ సమక్షంలో వైసిపి గూటికి చేరనున్నారని ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో వైసిపి కోసం, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడమే ముఖ్య లక్ష్యంగా పనిచేయాలని ఆమె కోరారు.

ఉపాది కూలీలకు వంద రోజులు పని కల్పించాలి: పీడీ

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని అంజిమేడు పంచాయతీలో జరుగుతున్న పార్కులేషన్ పాండ్ పనులను తనిఖీ చేసి పూడిక తీయడం వల్ల రైతులకు నీరు సమృద్ధిగా అందుతుందని, బోర్లలో నీటిమట్టం పెరుగుతుందని, అదనపు భూమి సాగులోకి వస్తుందని తెలిపారు. పనిచేసిన ప్రతి జాబ్ కార్డుకి 100 రోజులు పని దినాలు కనిపించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సివి శ్రీనివాస్ ప్రసాద్ ఆదేశించారు. ప్రతిరోజు 252 రూపాయల పూరి పొందేటట్లు రూపాయలు కూలీ పొందేటట్లు వేతన దారులు పనిచేయాలని కోరారు. అదేవిధంగా ఎన్ఎం ఎంఎస్ యాప్ లో కూలీలు రెండు పూటలా పనులు చేస్తున్నప్పుడు అటెండెన్స్ పనుల వద్ద ఫోటోలు అప్లోడ్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కూలీలు ప్రతిరోజు పని చేసే ప్రాంతానికి జాబు కార్డులు తీసుకుని వచ్చి వివరాలు నమోదు చేయాలని వర్క్ ఫైల్స్ లో

ఉపాధి పనులు తనిఖీ చేస్తున్న పీడీ శ్రీనివాస్ ప్రసాద్

14 అంశాలు 100 శాతం ఫైల్స్ లో ఉండాలని సెవెన్ రిజిస్టర్స్ 100 శాతం అప్డేట్ చేయాలని, ప్రతి పంచాయతీలో కనీసము మూడు గురు రైతుల వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా మునగ తోటలు సాగు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో ఆవిలాల దేవరి, టెక్నిక్ అసిస్టెంట్ కే రవీంద్రుడు, కూలీలు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - సత్యవేడు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్‌టిసి డిపో ఎదుట కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జీవో నెంబర్ 70, 71ను రద్దు చేయాలని, 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, తనిఖీ విధానంలో మార్పు రావాలని, తనిఖీ అధికారుల ప్రవర్తన మారాలని, ఘాట్ రోడ్డు ఆపరేషన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్ కేసులను పరిష్కరించాలని, హక్కుల కోసం పోరాడు దాం..హక్కులతో పని చేద్దామని పిలుపు నిచ్చారు.ఆర్టీసీ హాస్పిటల్ డాక్టర్లు పేషెంట్స్‌ని సరిగా చూడాలని, సింగిల్ డ్రైవర్ చేత టీమ్స్ ఆపరేట్ చేయించకూడదని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని కోరారు. కొత్త బస్సులు

నిరసన తెలుపుతున్న సత్యవేడు ఆర్‌టిసి డిపో కార్మికులు

కొనుగోలు చేయాలని, సిబ్బంది రిక్రూట్మెంట్ చేయాలని, వెహికల్ కండిషన్ మెరుగుపరచాలని, స్పేర్ పార్ట్స్ తెప్పించాలనే డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరుతూ ఈ సందర్భంగా కార్మికులు నిరసన వ్యక్తంచేశారు.

వాడ వాడలా అభివృద్ధి..ఇంటింటికి సంక్షేమం..పభుత్వ వైద్య సేవలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: వాడ వాడలా అభివృద్ధి.. ఇంటింటికి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలోని రామపురం పంచాయతీ లో సచివాలయం చెంచురాజు కండ్రిగ గ్రామంలో రైతు భరోసా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ 80 లక్షల తో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నిర్మించిన నూతన భవనాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వైసిపి మండల కన్వీనర్ కె.చలపతి రాజు పూలమాలలు వేసి శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజక వర్గంలో పరిధిలో అవ్వతాతలకు, ఒంటరి మహిళలు, వికలాంగులకు 43 వేలు మందికి పింఛన్లు అందిస్తు న్నామన్నారు. 55 వేలు మంది అక్క చెల్లెమ్మలకు ఆసరా సున్నా వడ్డీ అందించామన్నారు. రైతు భరోసా ద్వారా 34 వేలు మంది రైతులు లబ్ధిపొందారన్నారు. మత్స్యకారులు అభివృద్ధి కి 40 లక్షలు చేప పిల్లలు మూడు సంత్సరాలు కాలం లో విడుదల చేశామన్నారు. నాడు నేడు లో ప్రభుత్వ బడులు రైతు భరోసా జగన్న ఆరోగ్య సురక్ష కేంద్రం సచివాలయలు వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లు కులమతాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంగా ఆదర్శ వంతంగా తీర్చిదిద్దడానికి రేయింబవళ్ళు పనిచేస్తున్నానన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మన రాష్ట్రంలోని ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రి లతో పాటుగా, ఇతర రాష్ట్రాలలో కూడా ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంతో పాటుగా, వైయస్సార్ హెల్త్ క్లినికల్ పేరుతో ఎక్కడికక్కడ ఆసుపత్రులు ఏర్పాటు చేసి ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఫ్యామిలీ పిజిషన్ విధానాన్ని అమలు చేసి ఇంటింటికి వైద్యులు, సిబ్బంది వచ్చి ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రామాపురం హరిజనవాడ చెందిన అవయదానం చేసిన కీర్తి చిరకాలం చిరంజీవి గా వర్ధిల్లుతున్నది దీవించారు. సి.ఎం రిలీఫ్ ఫండ్ నుంచి 5 లక్షలు కీర్తి కుటుంబానికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మధుసూదన్, ఎంపిడివో శ్రీనివాసులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కె.వి.భాస్కర్ నాయుడు, నారాయనవనం జడ్పిటిసి కె. సుమన్ కుమార్, పిచ్చాటూరు జడ్పిటిసి విష్ణుప్రియ, వైసిపి ఉపాధ్యక్షులు రమేష్ రాజు, సుబ్రమణ్యం రెడ్డ, రామాపురం సర్పంచ్ సుమతి, సుబ్రమణ్యస్వామి ఆలయ చైర్మన్ కె.ఎల్ వెంకటేష్, ఎంపిటిసి శోభన్, సచివాలయం కన్వీనర్ తోపయ్య, ఆడవికోడియం బేడు సర్పంచ్ కిరణ్ కుమార్ నాయుడు, త్యాగరాజు, పాలపద్మనాభం, శేఖర్ రెడ్డి, మురళి, రమేష్ మోహన్, అయ్యప్ప, వెంకటేష్, మండల అధికారులు, హేమమాలిని, యుగంధర్ రాజు, మమతబాయ్, సంజీవి రెడ్డి, వనిత, మారియమ్మ , గోవిందస్వామి, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దాతలు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ కార్యాల యంలో ఆ సంస్థ ఆధ్వర్యం లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తు లకు 30 మందికి పౌష్టిక ఆహారాన్ని బుధవారం అందిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ హాజర య్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్ప కుండా డాక్టర్ సి ఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమం డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహిసు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షు లు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు , ప్రభాకర్, రాము , వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, శ్రీను, శ్రీనివాసు లు, డీన్ శ్రీహరి, కృష్ణా రెడ్డి, వెంకటేశ్వర్లు, విజయ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థినికి న్యాయం చేయండి: జనసేన

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): పెనుమూరులో ఇంటర్ విద్యార్థినిని అతి దారుణంగా హత్యకు గురైనా ఇంత వరకు న్యాయం చేయకపోవడం దారుణమని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళా కమిషన్ మహిళలకు న్యాయం చేయలేని పరిస్థితుల్లో ఉందని దుయ్యబట్టారు. వైసిపిలో ఉన్న మహిళల కోసమే రాష్ట్ర మహిళా కమిషన్ పనిచేస్తోందా? అని ప్రశ్నించారు. సామాన్య మహిళలకు అన్యాయం జరిగితే మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఎందుకు నోరు మెదపరో సమాధానం చెప్పాలన్నారు. రెండు రోజుల పర్యటన కోసం తిరుపతికి వచ్చిన చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పెనుమూరు ఘటనలో బాధిత విద్యార్థిని కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదో సమాధానం చెప్పాలన్నారు. బాలిక తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నా ఆ దిశగా ఎందుకు దర్యాప్తు చేయడం లేదన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ కు చిత్తశుద్ధి ఉంటే పెనుమూరుకు వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు.

బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బీసీ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ కు బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి పద్మావతి అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాసులు, తులసీ రామ్, గోపాల్, వీరకిరణ్, ముని కేశవులు, గిరిశ్రీనివాస్, కళ్యాణకట్ట అధ్యక్షులు కొప్పర్తి వెంకటసుబ్బయ్య, కొప్పర్తి శివ, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ పాల్గొన్నారు

ఇంటింటికి జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి- చిట్టమూరు: మండలం యాకసిరి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని ప్రతి పేదవారికి ఉచిత వైద్యం అందుతుందన్నారు. ప్రతి గ్రామంలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో భాగంగా ఆశా వర్కర్లు, వాలంటీర్లు మమేకమై ప్రతి ఇంటిని జల్లెడ పట్టి సర్వే చేసి ప్రతి ఇంట్లో బీపీ,షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు సంపూర్ణంగా వైద్యం అందించాలన్న ఉద్దేశం తోనే జగనన్న ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, వైస్ ఎంపీపీ బద్దిగా వెంకట రమణయ్య, వాకాటి అశ్విన్ రెడ్డి, మాచిరెడ్డి సుధీర్ రెడ్డి. దువ్వూరు అనిల్ రెడ్డి, కామిరెడ్డి రమేష్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజారామిరెడ్డి పాల్గొన్నారు.

ఇలంగోవన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిడిపి మండల క్లస్టర్ ఇలంగోవన్ రెడ్డి ని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి కలిశారు. వీరికి నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల టిడిపి నాయకులు వాసు, శ్రీనివాసులు, భర్త రెడ్డి, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు

నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సోదరుడు మృతి

ప్రజాశక్తి -వాకాడు: మాజీ ఏఐసిసి సభ్యుడు, వైసీపీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురు మల్లి జనార్ధన్ రెడ్డి అన్నయ్య డాక్టర్ నేదురుమల్లి పద్మనాభ రెడ్డి(93) బుధవారం మధ్యాహ్నం వాకాడు లోని అయన స్వగృహం లో మృతి చెందారు. పద్మనాభ రెడ్డి మృతి విషయం తెలుసుకొన్న ప్రముఖులు, వైసీపీ నాయుకులు, వాకాడుకు చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయన కాంగ్రెస్ లో ఏఐసిసి సభ్యులు గా సుదీర్ఘకాలం కొనసాగారు. కాంగ్రెస్ ని వీడి వై ఎస్ జగన్ తో కలిసి ప్రయాణం చేశారు. జగన్ జైల్లో ఉన్న సమయంలో వై ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి ఎన్నో పోరాటాలు చేశారు.

వైఎస్ఆర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి- నాయుడుపేట: నాయుడుపేట మండలం మేనకూరు లో నిర్మిస్తున్న వైయస్సార్ స్మృతి వనాన్ని ప్రారంభించేందుకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో కట్టా సుధాకర్ రెడ్డి కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషితో మేనకూరులో ఏర్పాటుచేసిన సెజ్ ప్రాంతంలో అన్ని హంగులతో వైఎస్ఆర్ స్మృతి వనాన్ని నిర్మిస్తున్న విషయాలను మంత్రి పెద్దిరెడ్డికి సుధాకర్ రెడ్డి వివరించారు. వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

టిడిపి నాయకుల దీక్షకు మద్దతు తెలుపుతున్న జనసేన నాయకులు

టిడిపి దీక్షకు జనసేన మద్దతు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ నాయకులు కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం జనసేన నాయకులు మద్దతు ఇచ్చారు. టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని ఖండించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేనలో కలిసి పోటీ చేయడం శుభ పరిణామమనీ, వైసీపీకి ఓటమి తథ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు విజయ్ కుమార్ నాయుడు, చక్రాల ఉష, జనసేన నాయకుడు కొట్టే సాయి పాల్గొన్నారు.

బండి జయమ్మకు నివాళులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని చవట గుంట గ్రామం లో జయమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలు సుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ నాయకులు రాజేష్ బుధవారం ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు . కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట వైసీపీ నేతలు బండి గోవర్ధన్ రెడ్డి, పేట ధనుంజయ రెడ్డి, వైసీపీ నాయకులు ఉన్నారు.

20న ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 80 వార్షికోత్సవం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఈనెల 20వ తేదీన విజయవాడలోని రాజధాని లో ఉద్యోగులు ఎస్సీ సంక్షేమ సంఘం 80 వ వసంతాల విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రతన ప్రదీప్ తెలిపారు. బుధవారం సాయంత్రం చిత్తూరు నగరంలోని ఎన్జీవో హోమ్ లో జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె.వి రాఘవులు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్న ప్రదీప్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన విజయవాడలో జరిగే విజయోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి అమలు జరిగేలా ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగేలా సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేసే ఎస్సీ ల అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాజన్, దొరై కన్నన్, శివరాజు పాల్గొన్నారు.

ఎస్వీయూలో సివిల్ సర్వీస్‌కు ఆంత్రోఫాలజీ కోర్సు ఉపయోగకరం

విభాగాధిపతి ఆచార్య కె సురేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆంత్రోఫాలజీ కోర్సుతో విద్యార్థులకు సివిల్ సర్వీస్ లో ఆంత్రోఫాలజీ సబ్జెక్టును ప్రత్యేకమైన సబ్జెక్టుగా తీసుకుని విజయం సాధించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని విభాగాధిపతి ఆచార్య కె. సురేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా ఈ కోర్సులో ఎస్వీ యూనివర్సిటీలో సీటు సాధించవచ్చన్నారు. ఎస్వీయూలోని ఆంత్రోఫాలజీ విభాగంలో కన్వీనర్ కోటా కింద 40 సీట్లు ఉన్నాయని, మేనేజ్మెంట్ కోటా కింద మూడు సీట్లు ఉన్నాయన్నారు. ఈ కోర్సులో చేరాలనుకునే ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏపీ పీజీ సెట్ 2023 సంవత్సరంలో అర్హత పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆంత్రోఫాలజీ విభాగంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. ఆంత్రోఫాలజీ విభాగానికి ప్రత్యేక మైన గ్రంథాలయ సౌకర్యం ఉందని, మానవ శిలాజాలకు సంబంధిం చిన పుట్టుపూర్వోత్తరా లు విశదీకరించే మ్యూజియం, ఇతర లాబొరేటరీ సౌకర్యాలు అత్యంత అధునాతనంగా రూపుదిద్దు కొన్నాయన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించే అఖిల భారత సర్వీసులైన యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేకమైన సబ్జెక్టుగా ఆంధ్రప్రదేశ్ సబ్జెక్టు విద్యార్థులు ఎన్నుకోవడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా ఆంత్రోఫాలజీ సబ్జెక్టు ఎలాంటి విద్యార్థులకు యూపీఎస్సీ లో ఎలాంటి కన్ఫ్యూషన్ కు తావుఇవ్వకుండా క్రమ పద్ధతిగా అర్థవంతంగా ఉన్నతమైన మార్గాలు సాధించడానికి ఎంతో ఉపపడుతోంది అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే యుజిసి నెట్, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఏపీ సెట్, రాష్ట్రస్థాయిలో పరీక్షలైన గ్రూప్ 1,2, సచివాలయం, డిగ్రీ కళాశాలలోని, ఇతర పోటీ పరీక్షలకు ఆంత్రోఫాలజీ సబ్జెక్టు సంబంధించిన అంశాలు ఎన్నో వస్తున్నట్లు వెల్లడించారు. ఆంత్రోఫాలజీలో పీజీ చేసిన విద్యార్థులకు పరిశోధన రంగంలోనూ, ఆంత్రోఫాలజీకల్ సర్వే ఆఫ్ ఇండియా, జాతీయ ఆహార సంస్థ వంటి అనేక సంస్థలు పేరుగాంచిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పాటు ఎన్జీవో సంస్థలలో ఉద్యోగావ కాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఉదాహరణకు డబ్ల్యూహెచ్ ఓ, బిల్ గేట్స్ ఫౌండేషన్, జిల్లా స్థాయిలో ఐటిడిఏ, ఐసిడిఎస్, డిఆర్డిఏ వంటి ప్రభుత్వ రంగ శాఖలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వెల్లడిం చారు. మానవ శాస్త్ర విభాగానికి

సంబంధించి ఎస్ఎస్సి, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల్లో మ్యూజియం క్యూరేటరుగా, రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి మ్యూజియం క్యూరేటరుగా ఉద్యోగానికి అర్హులని వివరించారు. దేశ, విదేశాలలో కూడా ఎన్నో విశ్వ విద్యాలయాలలో ఆంత్రో ఫాలజీ పీజీ కోర్సు చేసిన విద్యార్థులకు ఎన్నో అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్నా యన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపీపీజీ సెట్ 2023 పరీక్షల్లో ఉత్తీర్ణులు సాధించిన విద్యార్థులు ఎస్వీయూలో ఆంత్రోఫాలజీ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అంతే కాకుండా జువాలజీ పరీక్ష రాసిన విద్యార్థులు కూడా ఎస్వియూ ఆంత్రోఫాలజీ కోర్సులో చేరేందుకు అవకాశం ఉంద న్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించేందుకు ఆంత్రోఫాలజీ విభాగం అధ్యాపకులు, పరిశోధకులు ఎల్లప్పుడూ తమ తోడ్పాటు సహాయ, సహకారాలను అందిస్తారన్నారు.

In the court of the Addl Senior Civil Judge
Tiruapti
I.P.No. 18 / 2021

1. C. Ammulu
2. C. Bhaskar ....Petitioners

Vs.

Ammulu W/o Bhaskar and others .....Respondents

Notice to the Respondents No.2, 3, 7, 9 and 22

R2. Nagaraju, S/o Not Known, Door No. 1-50/19/1, Chandra Sekhar Colony, Back Side of Z.P. High School Tiruchanur Tirupati Rural, Tirupati District.

R3. Jayamma, W/o Abbodu @ Nagaraju, Door No.1-150-39, Vasundara Nagar, Tiruchanur, Tirupati District.

R7. Amara, W/o Not Known, Door No. 1-50/26, Chandra Sekhar Colony, Back Side of Z.P. High School, Tiruchanur, Tirupati Rural, Tirupati District.

R9. Penchulamma, W/o Not Known, Door No. 1-50/18/3, Chandra Sekhar Colony, Back Side of Z.P. High School, Tiruchanur, Tirupati Rural, Tirupati District.

R22. Venkatesh, S/o Armugam, Door No. 1-50/19/10, Chandra Sekhar Colony, Back Side of Z.P. High School, Tiruchanur, Tirupati Rural, Tirupati District.

Please take Notice that Petitioners filed a Petition to adjudicate them as insolvent and case is posted to 16.10.2023 for your appearance. you shall appear on 16.10.2023 at 10.30 AM either in person or by advocate, if you failed to do so the case will be decide in your absence.

K. Subramanyam Raju,
Advocate for Petitioners,
Cell No.9440225139, Tirupati.